విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 28, డిసెంబర్ 2023

అట్టహాసంగా సీపీఐ స్థూపం ఆవిష్కరణ..

- నవయుగ కాలనీలో రెపరెపలాడిన ఎర్రజెండా
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్..

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: అనంతపురం రూరల్ ఏ. నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నవయుగ కాలనీలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భారత కమ్యునిస్టు పార్టీ స్థూపాన్ని ఆపార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. కాలనీ కార్యదర్శి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పార్టీ జెండా ను నగర కార్యదర్శి శ్రీరాములు ఎగురవేశారు. కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపించు కున్నారు. కాలనీవాసులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ నేపద్యంలో ఇతర పార్టీల నుండి 20 మంది నాయకులు సీపీఐ తీర్థం పుచ్చుకున్నారు. జాఫర్ సహా అనుబంధ సంఘాల నాయకులు వారికి ఎర్ర కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జాఫర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కుల వివక్షత,అణగారిన వర్గాల అణచివేతకు పాల్పడుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ తదితర మతోన్మాద శక్తులపై పెద్ద ఎత్తున దండయాత్ర చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వైఎస్ జగన్ దమ్ము ధైర్యం ఉన్న సీఎం అయితే గ్రామాలకు వచ్చి నష్టాల్లో కూరుకుపోయిన రైతులను పరామర్శించాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంతోష్ కుమార్, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర,నాయకులు ఈశ్వరయ్య, చాంద్ బాష, బంగారు బాష, రామయ్య, జిలాన్, నాగప్ప, రజాక్,కుర్షిద, జానకి, వసంత్ బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం : అనంతపురం లోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్లను కలెక్టర్ ఎం.గౌతమి తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జీ చానల్‌లో మెగాస్టార్ చిరంజీవి సూపర్ హిట్ మూవీ ఇంద్ర

విశాలాంధ్ర అనంతపురం: సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్‌బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రే జంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుందన్నారు. ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్రసేనా రెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుందన్నారు. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృత్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందిందన్నారు. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకుందనీ, ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.

'కలియుగ శకుని'.. హనుమంతప్ప

- కళయో.. హనుమంతప్ప మాయో..
- నాటకల్లో రాణిస్తున్న కన్నడ భాషోపాధ్యాయుడు

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండల కేంద్రంలోని శ్రీ నీల కంఠేశ్వరుని కృప పోషిత నాటక మండలి ఆధ్వర్యంలో మంగళ వారం నాడు "కలియుగ శకుని" అనే సామాజిక నాటకంలో "హులి రాజు"అనే ప్రతి నాయకుడు పాత్ర పోషించారు. అలాగే జానపద కళల్లో "బయలాటం"లో అర్జు నుడు పాత్రలో రాణిస్తున్నారు. జి.ఎస్.హనుమంతప్పసామాజిక, పౌరాణిక, జానపద నాటకాలు ప్రదర్శిస్తూ, పాఠశాల విద్యార్థుల్లో పౌరాణిక కళల్లో భాగంగా" భూకైలాస్" అనే నాటకం, భయలాటం విద్యార్థులకు నేర్పించి వారిచే పాఠశాల వేడుకల్లో ప్రదర్శనలు ఇప్పిస్తున్నారు. అంతరించిపోతున్న జానపద కళలను విద్యార్థులకు జానపద గేయాలు, కథలు, చెప్పి విద్యార్థులు జానపద కళల పట్ల ఆకర్షితులై ఈ కళల్లో విద్యార్థులు రాణించడంలో జి.ఎస్.హనుమంతప్ప ఎంతగానో కృషి చేస్తున్నారు. హనుమంతప్ప ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి.హిరేహాళ్‌లో "కన్నడ భాషోపాధ్యా యులుగా "విధులు నిర్వర్తిస్తున్నారు. జానపద, సామాజిక, పౌరాణిక, కళల్లో రాణిస్తున్న హనుమంతప్పకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

6 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్ : మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తల పెట్టిన సమ్మె జనవరి 6వ తేదీ నుంచి ప్రారం భించనున్నట్లు ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మె జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ తెలిపారు. బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి జగన్మోహన్ రెడ్డి మాట నిలుపుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రంగంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో వ్యత్యాసం తీసుకొచ్చి కార్మికుల్లో రెండు చీలికలు తీసుకొచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి.చిరంజీవి, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు రామాంజినేయులు, ప్రసాద్, నాగరాజు,నారాయణస్వామి,వెంకటరాముl పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ఎదుట అంగన్వాడీ వర్కర్ల నిరసన

రాయదుర్గం : ఎమ్మెల్యే పీఏకు వినతి పత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

విశాలాంధ్ర–రాయదుర్గం, రూరల్: రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా 16వ రోజు అంగన్వాడి వర్కర్లు బుధవారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌కాపు రామ చంద్రారెడ్డి నివాసం ముందు నిరసన చేపట్టారు. ముందుగా సిఐటీయూ ఆధ్వర్యం లో ర్యాలీగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొండివైఖరి విడనాడి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగ న్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు గోవిందమ్మ, మేరీ, అంగన్వాడి వర్కర్లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో లేకపోవడంతో ఎమ్మెల్యే పీఏకు వినతిపత్రం సమర్పించారు.

ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర–ఉరవకొండ: తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ప్రజా ప్రతినిధులకు అంగన్వాడి యూనియన్ నాయకులు వినతి పత్రాలను అందజేశారు. అంగన్వాడీల సమ్మె లో భాగంగా బుధవారం ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు కూడా వినతి పత్రం ఇవ్వడానికి కార్యాలయానికి వెళ్లగా ఆయన అక్కడ లేకపోవడంతో ఎమ్మెల్యే కేశవ్ కు అందించాలని పార్టీ నాయకులకు వినతిపత్రాన్ని అందజేశారు.

అంగన్వాడీల తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 16వ రోజు కూడా సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. వీరి ఆందోళనకు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, కృష్ణమూర్తి, మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి, జ్ఞానమూర్తి, జి శ్రీనివాసులు, మద్దతు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర, అనంతపురం బ్యూరో : అనంతపురం అనంతపురం నగరం అశోక్‌నగర్ హరిహర దేవాలయం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంకాలం 5 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ప్రారంభమై కన్యకలు మహిళలచే జ్యోతుల ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమితి సభ్యులు రాజా రమేష్ స్వామీ,ఆకుల రాఘవేంద్ర స్వామీ మాట్లాడుతూ " శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప విగ్రహాన్ని అందంగా అలంకరించి రథం పై ఉంచి, జ్యోతి స్వరూపుడైన అయ్యప్పను కన్యకలచే, మహిళలచే జ్యోతులతో ఊరేగింపుగా వెళుతూ, గ్రామోత్సవం హరిహర దేవాలయం నుండి ప్రారంభమై, అశోక్ నగర్ బ్రిడ్జి, అంబేద్కర్ భవన్ మీదుగా విద్యుత్ నగర్ సర్కిల్ నుండి తిరిగి హరిహర దేవాలయం వద్ద ముగిసింది. మండల పూజ పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి మాలధారణలతో పాటు అన్ని మాలాధార స్వామికి ఏర్పాటుచేసిన బిక్షా కార్యక్రమంలో అయప్పలు, మాలధారణ స్వాములు, భక్తాదులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజ రమేశ్, ఆకుల రాఘవేంద్ర స్వామీ వెంకటేష్ గురు స్వామి, సాయి నారాయణ స్వామీ, కేశవ స్వామి, నాగేంద్ర స్వామీ, ఆదిరెడ్డి స్వామీ, లక్ష్మీనారాయణ, మణికంఠ కటమయ్య స్వామీ తదితరులు పాల్గొన్నారు

ఎస్‌టీయూ వజ్రోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ ..

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌టీయూ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు జి.సూర్యుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమణారెడ్డి

విశాలాంధ్ర, అనంతపురం బ్యూరో : స్వాతంత్రానికి పూర్వమే 9-6-1947లో ఆవిర్భవించిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్య సంఘం విద్యారంగ సమస్యలపై ఎన్నో విజయవంతమైన పోరాటాలు నిర్వహించిన రాష్ట్రోపాధ్యాయ సంఘం %ాంఖాౄా% 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను కర్నూలు నగరంలో జనవరి 12 మరియు 13వ తేదీలలో నిర్వహించబడును ఈ వేడుకల సంబంధించిన వజ్రోత్సవ వేడుకల పోస్టర్ను ఈరోజు 27-12-2023 న అనంతపురం జిల్లా డీఈఓ గారు శ్రీ నాగరాజు గారిచే ఆవిష్కరణ జరిగినది వేడుకల్లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంఘ శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము వజ్రోత్సవ పోస్టర్ ఆవిష్కరణలు తాలూకా స్థాయిలో మండల స్థాయిలో కూడా నిర్వహించబడును ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జి సూర్యుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమణారెడ్డి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిలర్ పణి భూషణ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ నాగభూషణ, జిల్లా ఉపాధ్యక్షులు దారం చంద్రశేఖర్,సీనియర్ నాయకులు కిష్టప్ప సురేష్, కిషోర్, కుల్లాయప్ప, రామకృష్ణ, సుబ్బరాయుడు,వెంకటేష్ డేనియల్ పాల్గొన్నారు

ఈ క్రాప్ నమోదు పరిశీలన..

విశాలాంధ్ర–ఉరవకొండ: రాకెట్ల గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలో పంట నమోదు ఏ విధంగా జరుగుతుందో మండల వ్యవసాయ అధికారి శుభకర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంట నమోదు ఆవశ్యకతను రైతులకు వివరించారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రావలసిన ఎటువంటి సంక్షేమ పథకాలకైనా పంట నమోదు ప్రామాణికమని, రబీ సీజన్లో రైతులు వేసిన ప్రతి పంటను స్థానిక ఆర్బికే సిబ్బంది, వీఆర్వోలతో సమన్వయం చేసుకొని నమోదు చేసుకోవాలన్నారు. ఈ కేవైసీ కూడా పూర్తి చేసుకోవలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాకెట్ల గ్రామంలోని రైతు సుధాకర్ పొలాన్ని సందర్శించి పప్పుశ నగ పంట పొలాన్ని పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ సర్పంచ్ శివమ్మ, వైసీపీ నాయకులు నాగ రాజు, ఎర్రి స్వామి రాకెట్ల ఆర్బికే సిబ్బంది రామ్మూర్తి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి. దేవి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి సర్వే కారక్రమాన్ని స్థానిక ఇందిరానగర్ పట్టణ ప్రాథ మిక ఆరోగ్యలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ బి దేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆరోగ్యశాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది ఏ .ఎన్.ఎం., ఆశా కార్యకర్తలకు సర్వే నిర్వహణకు సంబంధించి సూచనలు చేశారు. కుష్టువ్యాధి సోకిన వారి గుర్తింపు కోసం ప్రతి ఇంటిలో ప్రతి వ్యక్తిని పరీక్షించాలన్నారు. అనుమానిత స్పర్శ లేని మచ్చలు వున్నా, కాళ్ళు చేతులు తిమ్మెరలు లేదా జోములు కలిగి వున్నా, బొబ్బలు రావడం, చేతి వేళ్ళు ,కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం వున్న వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లకు పంపి డాక్టర్ల చేత వ్యాధిని నిర్ధారించి తగు మందులు ఉచితంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులల్లో అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమములో, కుష్టు విభాగం జిల్లా అధికారి డా.అనుపమ జేమ్స్, డా.గంగాధర్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా.రోహిత్ నాయుడు, పియంఓ.నాగన్న, హెచ్ఈఓ సత్యనారాయణ. డీపీఎంఓ. సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

మూడు రాజధానుల మోసకారి ముఖ్యమంత్రి జగన్‌కు బుద్ధి చెప్పాలి

.. పిలుపునిచ్చిన టీడీపీ శ్రేణులు..

విశాలాంధ్ర, అనంతపురం బ్యూరో : అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రభాకర్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో నగరంలో వైసీపీ చేపట్టిన మూడు రాజధానుల కార్యక్రమానికి నిరసనగా నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు దిగిన టిడిపి శ్రేణులు.. మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దు అంటూ నినాదాలు చేసిన టిడిపి నాయకులు వైసిపి చేస్తున్న దుష్టపన్నాగాలను ప్రజలకు వివరించారు.. ఐదు సంవత్సరాల నుంచి రాజధాని అక్కడ ఇక్కడ అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ నాయకులను వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు తమ్మినేని చౌదరి, మేకల గోపాల్ గౌడ్, గుర్రం నాగభూషణం,లక్ష్మీ నరసింహులు,బెస్త షణ్ముఖ, పుట్లూరు నారాయణ స్వామి వెంకటేష్, బోయపాటి బాలప్ప, సైఫుద్దీన్, బొమ్మినేని శివ, గంగవరం అంజి, కొండ, మల్లికార్జున, పూల బాషా, దలవాయి వెంకటేష్, సరిపూటి శ్రీకాంత్, జూటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక...

విశాలాంధ్ర, అనంతపురం బ్యూరో : రాష్ట్రంలో సైకో జగన్ రెడ్డి పరిపాలన విధానాలు నచ్చకపోవడంతో 27-12-2023న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కుందుర్పి మండల పరిధిలోని మహంతపురంకు చెందిన మూడు వైసీపీ కుటుంబాలు టీడీపీ పార్టీలోకి చేరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు వారందరికీ టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనపై ప్రతిఒక్కరూ వ్యతిరేక భావనలతో వైసీపీని అంతం చేసే దిశగా ప్రజలందరూ సమాయత్తం అవుతున్నారని అన్నారు. మన ప్రాంతం మన ఊరు భావితరాలు బాగుపడాలంటే సీఎంగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుండాలి : ఎమ్మెల్యే

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి

విశాలాంధ్ర–రాప్తాడు: సమాజంలోని ప్రతిఒక్కరూ అన్నివిధాలా బాగుండాలని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోరుకున్నారు. ఎమ్మెల్యే సొంత ఊరు ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలోని ఆయన నివాసంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాల ధరించిన వారు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి పడిని ప్రత్యేకంగా వివిధ పూలతో అలంకరించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సతీమణి మనోరమ, సీనియర్ నాయకులు ఆత్మారామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ మాజీ అధ్యక్షుడు పామిడి వీరా పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం నూతన కమిటీ ఎన్నిక..

విశాలాంధ్ర–ఉరవకొండ : స్థానిక అంబేద్కర్ భవనం కమ్యూనిటీ హాలుకు నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమ్యూనిటీ హాల్ అధ్యక్షుడిగా ఎంకె.మల్లికార్జున, ఉపాధ్యక్షుడిగా టి.గంగాధర్, కార్యదర్శిగా ఎం.చెన్నకేశవులు, సహాయ కార్యదర్శులు ఓబులేసు, ఎం.పెద్దన్న, కోశాధికారి పి. దివాకర్, కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, టి. రామాంజనేయులు, ఎం.మారుతి, ఎం. వెంకటేశులు, ఎం.చంద్రశేఖర్, ఎం. తిప్పయ్య, టి. రామాంజనేయులు ఎన్నుకున్నారు. భవనాన్ని శుభకార్యాలకు వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ హాస్టల్ శాఖ అధికారుల పరిధిలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని నూతన కమిటీ సభ్యులకు అప్పగించాలని వారు తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణం లోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని రెండవ రోజు మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సమ్మెకు సిపిఐ నియో జవర్గ కార్యదర్శి టి రంగయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ నాలుగున్నర సంవత్సరం అయినప్పటికీ నెరవేర్చకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎందుకంటే నవరత్నాల పేరుతో గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఒక మున్సిపల్ కార్మికు లపై వివక్ష ఎందుకు చూపుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్ర మంలో సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య రైతు సంఘం నాయ కులు నారాయణరెడ్డి సిఐటీయూ పట్టణాధ్యక్షుడు రామాంజనేయులు మున్సిపల్ కార్మికులు వన్నూరప్ప, లక్ష్మీదేవి, శంకర్,రాముడు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిరండి..

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రాముడు యాదవ్



విశాలాంధ్ర–యాడికి: ఈనెల 29న జిల్లా కేంద్రం లోని జీజీఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న ఏపీ రైతు సంఘం 13వ జిల్లా మహాసభలకు రైతులంతా తరలిరావాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వెంకట రాముడు యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద వడుగూరు మండలంలోని క్రిష్టి పాడు గ్రామంలో బుధవారం సీపీఐ నాయకులతో కలిసి సిపిఐ కార్యా లయం వద్ద వాల్ పోస్టర్ల విడుదలచేశారు. అనంతరం మాట్లాడుతూ మహాసభలలో జిల్లా రైతు సంఘం ఎదుర్కొం టున్న రైతాంగ సమస్యలపైన చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొంది స్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగ స్వామి, సీపీఐ నాయకులు ఆదినారాయణ యాదవ్, అల్లాబకాష్, నారాయణస్వామి, శేషు, గోపాల్, వెంకట రాముడు, బాలగంగన్న, పప్పు సూరి, మధు, చిన్న మద్దిలేటి పాల్గొన్నారు.

పారదర్శకమైన ఓటర్ జాబితా రూపకల్పన

విశాలాంధ్ర–రాప్తాడు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందిస్తామని రాప్తాడు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధి కారి వెంకటేశ్వర్లు తెలిపారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో బుధ వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసిన వివరాలు ఇవ్వాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా అధికారులు మండలాల వారీగా సంఖ్యను చెప్పారు. కార్యక్రమంలో ఈడీటీ మల్లికార్జున పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 28, డిసెంబర్ 2023

పోలీసులు కూడా క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

- క్రీడలతోనే ఆరోగ్యం మానసిక ప్రశాంతత.. - ఎస్పీ మాధవ్ రెడ్డి - ఉత్సాహంగా పోలీస్ గేమ్ మీట్

విశాలాంధ్ర-పుట్టపర్తి : పోలీసుల నిత్యజీవితంలో క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం సిరసాని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పోలీసు స్పోర్ట్స్.. గేమ్‌మీట్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా జ్యోతిని వెలిగించి లాంఛనంగా స్పోర్ట్స్. గేమ్ మీట్ ను ప్రారంభించారు. శాంతి కపోతాన్ని ఎగరవేసి. పోలీస్ మార్చ్ ఫాస్ట్ ద్వారా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తు, క్రీడా స్ఫూర్తిని నింపుతున్నారన్నారు. పోలీసులు తమ దైనందిన జీవితంలో విధిగా క్రీడలకు ప్రాధాన్యత నివ్వా లన్నారు. క్రీడల ద్వారా డ్యూటీలో ఉన్న ఒత్తిడిని సైతం అధిగ మించవచ్చన్నారు. క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసము ఆరోగ్యం చేకూరు తుందన్నారు. గెలుపోటములు సర్వసాధారణ మని రెండింటిని సమానం తీసుకోవాలని సూచించారు. క్రీడలు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని ఈరోజు పోలీసులు శాఖలో విధులు నిర్వహించే ఎంతోమంది క్రీడలలో మంచి ప్రతిభ తో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగంలో చేరిన వారు ఉన్నారని, అలాంటి క్రీడకారులకు పోలీస్ శాఖ ప్రోత్సహించే విధంగా ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. క్రీడలు, వ్యాయామం వల్ల, ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని, ఈ క్రీడా పోటీల వలన పోలీసుల్లో మంచి ఐక్యత ఏర్పడుతుందని తెలియ జేశారు. మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్ర, దేశస్థాయిలో రాణించే విధంగా పోలీస్ శాఖలోని క్రీడాకారులు కూడా ముందుకెళ్లా లని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ జట్లతో కలిసి పోటీలలో పాల్గొని వారికి ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విష్ణు, డీఎస్పీలు, వాసుదేవన్, పృథ్వీ, ఏఆర్ డీఎస్పీ జెడ్ విజయ్‌కుమార్, సీఐలు రాగిరి రామయ్య, కొండారెడ్డి, రాజేంద్రనాథ్ యాదవ్, ఆర్ఐలు రాజశేఖర్‌రెడ్డి, టైటాస్, నారాయణ, ఆర్ఎస్ఐలు, వెంకటేశ్వరరావు రాజు, ప్రతాప్‌సింగ్, ఏఎస్ఐ శ్రీరాములు, ధర్మవరం, హిందూపురం, పుట్టపర్తి, కదిరి, పెనుగొండ, సబ్ డివిజన్లోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది, పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభకు ఉజ్వల భవిష్యత్తు

కలెక్టర్ పి .అరుణ్ బాబు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రతిభగల క్రీడాకారులకు ఉద్యోగ భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్నంగా ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. బుధవారం కొత్త చెరువులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. క్రికెట్ ఆటకు సంబంధించి టాస్‌వేసి గెలిచిన వారికి బ్యాట్ అందజేసి పోటీలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తెచ్చేలా "ఆడదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ఒక వేదికగా ప్రవేశ పెట్టారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో క్రికెట్, వాలీబాల్ ,కబడ్డీ, ఖో ఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు క్రీడాంశాలలో మహిళలు, పురుషుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని ఎంపిక చేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులు సరైన దిశలో ప్రోత్సాహం లేక నిరుత్సాహం చెందకుండా ఆడదాం ఆంధ్ర ద్వారా గుర్తింపు పొందవచ్చునని తెలిపారు. రాబోయే రోజుల్లో క్రీడల్లో రాణిస్తున్న యువతకు శిక్షణతో పాటు భవిష్యత్తు కాలంలో జట్టులో కూడా ప్రాతినిధ్యం వహించే అవకాశం తప్పకుండా దక్కుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపారు. క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని మానసిక వికాసం పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, ప్రస్తుతం మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నియోజవర్గ, జిల్లా స్థాయి అలాగే రాష్ట్ర స్థాయి వరకు పోటీల్లో పాల్గొనడం జరుగుతుం దన్నారు. విజేత జట్ల క్రీడాకారులకు సర్టిఫికెట్లను అందిస్తారని తెలిపారు. క్రీడా ప్రతిభా పటవాలు ప్రదర్శించి జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. సుమారు 150 మంది క్రికెట్ క్రీడాకారులు ఐదు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, ఎంపీడీవో భారంసాహెబ్ పాల్గొన్నారు.

జిల్లాలో ఆధార్ లేని పౌరులు ఉండరాదు..

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో ఆధార్ లేని పౌరులు చిన్నారులు ఉండకూడదని కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాలులో జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఓ కొండయ్య, అడిషనల్ ఎస్పీ విష్ణు, రాష్ట్ర రీజినల్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ జాయిద్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు అప్డేట్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఐదు నుంచి ఏడేళ్ల వరకు, 15 ఏళ్ల నుంచి 17 ఏళ్ల పిల్లల వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు సచివాలయ వార్డ్ సచివాలయ పరిధిలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలన్నారు.

జర ఇటు చూడండి..

- రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ ఉద్యోగుల మొర

విశాలాంధ్ర-కదిరి: ఆర్టీసీ ఉద్యోగుల కష్టాలు తీర్చా లంటూ డిపోలో పని చేస్తున్న 471 మంది ఉద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోకి విలీనం కాక మునుపు కేంద్ర కార్మిక చట్టాల మేరకు అనేక సంక్షేమ పథ కాలు ఆర్టీసీ ఉద్యోగులకు వర్తిం చేవని, ఇప్పుడేమే ఉద్యోగుల పైన అధికారుల కక్షసాధింపు, సెలవులు ఇవ్వకపోవడం, ఉద్యోగభద్రత లేకపోవడం, సర్క్యులర్ అమలు చేయకపోవడం, క్యాడర్ స్ట్రెంత్‌తో ఇబ్బం దులు, ఇ.పి.ఎస్ ఆప్షన్‌పైన ఇబ్బందులు, ఆరోగ్య విధానం, బదిలీలు, ఆర్థిక సమ స్యలు, పదోన్నతులు, గ్యారేజి ఉద్యోగుల సమస్యలు, పదవీ విర మణ పొందిన ఉద్యోగుల సమస్యలతో సతమతం అవుతున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి. రమణ పేర్కొన్నారు. ఆర్టీసీ యజ మాన్యం స్పందించ కుంటే కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్య క్షుడు హరిమోహన్, కార్యదర్శి బైరిశెట్టి, అధ్యక్షుడు రామక్రిష్ణ, ప్రభాకర్ రెడ్డి, గంగన్న,పులి శ్రీనివాసులు, అయూబ్, అశ్వర్థమయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అగళి: విశాలాంధ్ర క్యాలెండరును బుధవారం జడ్పీటీసీ ఉమేష్ ఆవిష్కరించారు. మండల నాయకులతో కలిసి జడ్పీటీసీ ఉమేష్ జ్యువలరీ దుకాణం లో ఆవిష్కరణ చేపట్టారు. ఈసందర్భంగా జడ్పీటీసీ ఉమేష్ మాట్లాడుతూ విశాలాంధ్ర పేపర్ స్థాపించి 7 దశబ్దాలు కాలంలో ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటుందని పేర్కొ న్నారు. అదేవిదంగా వైకాపా ప్రభుత్వం అమలు పరస్తున్నా ప్రజావ్యతిరేక విధానాలను సైతం ఎత్తిచూపుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు దినేష్ మూర్తి, రంగరాజు, సిద్ధరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మండల పూజ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేశవనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం గురుస్వామి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అయ్యప్ప భక్తుల నడుమ మండల పూజ నిర్వహించారు. విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అయ్యప్ప స్వామి మహిమలు ఉన్నాయని, అయ్యప్ప స్వామిని నమ్మిన ప్రతి ఒక్కరికీ కష్టాలు తొలగి మంచి జీవితాన్ని స్వామి ప్రసాదిస్తారని తెలిపారు. అయ్యప్ప స్వామి, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలకు చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. గురు స్వామి ఆధ్వర్యంలో భజనలు మార్మోగాయి. గురుస్వామి మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ అనునది ఆంగ్ల నూతన సంవత్సరం అవుతుందని, ఆ రోజు ఎవ్వరూ కూడా నూతన సంవత్సరంగా భావించవద్దని, హిందువులకు నూతన సంవత్సరం ఉగాది పండుగ అవుతుందని తెలిపారు.

కూచిపూడి కళా వైభవంలో ధర్మవరం కళాకారుల ప్రతిభ..

విశాలాంధ్ర-ధర్మవరం: హైదరాబాదులో ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కూచిపూడి కళా వైభవం కార్యక్రమంలో ధర్మవరంకు చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్యాచార్యులు బాబు బాలాజీ శిష్యులు 12 మంది పాల్గొన్నారు. ఈ గిరీష్ రికార్డ్స్ ను భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించి, దాదాపు 5000 మంది అంతర్జాతీయ స్థాయిలో వివిధ కళా నృత్యకారులు పాల్గొన్నారు. ఇంతటి పెద్ద ఎత్తున మహా బృంద నాట్యం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చేర్చినట్లు ఆరికర్డ్ ప్రతినిధి తెలిపారు. ఇందులో శ్రీ లలిత నాట్య కళానికేతన్ తరఫున 12 మంది గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సాధించడం మాకెంతో సంతోషాన్నిచ్చిం దని గురువు బాబు బాలాజీ తెలిపారు. ఆ 12 మందిలో రామలాలిత్యా, సర్వశ్రీ, హ్యా, వేద ప్రజ్ఞ, తను లత, ఉమా ప్రియ, వైష్ణవి, అదిత్రి, జాహ్నవి, లీలా మాధవి, ఉదయశ్రీ, సహస్రాలు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం బాబు బాలాజీ మాట్లాడుతూ ఈ నృత్య గిన్నిస్ రికార్డు వేడుకల్లో ఒకేసారి 3,782 మంది కళాకారులు ఏడు నిమిషాల పాటు లయబద్ధంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి గిన్నిస్ బుక్‌లో చోటు చేసుకోవడం ఆనందదాయకమని తెలిపారు. రాష్ట్ర మంత్రులు కృష్ణారావు, సీతక్క వీక్షించి హర్షధ్వనాలు చేశారని తెలిపారు. తదుపరి రిశినాద్ రికార్డును ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భారత్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు కేవీ రమణారావు, అధ్యక్షురాలు లలిత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

విశాలాంధ్ర-ధర్మవరం: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు తమ సమ్మెను ఉధృతం చేశారు. బుధవారం మోకాళ్లపై నిలబడి తమ నిరసనను తెలియజేశారు. మున్సిపల్ గౌరవ సలహాదారులు పెద్దక్క, వెంకటేశులు, కార్యదర్శి చెన్నకేశ వులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరచి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా అమలు చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇంజ నీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్సులు చెల్లించాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మీ ఓబులేసు ఉపాధ్యక్షులు ప్రసాద్ సహకార దర్శి ముకుందా పాల్గొన్నారు.

మృతి చెందిన ప్రభాస్ అభిమానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ..

విశాలాంధ్ర- ధర్మవరం: ఇటీవల సలార్ మూవీ సినిమా రిలీజ్ సందర్భంగా ధర్మవరంలోని థియే టర్లో ప్రభాస్ అభిమాని మామిళ్లపల్లెకు చెందిన బాలరాజు(29) ఫ్లెక్సీ కడుతుండగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ధర్మవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వారు సినీ యాక్టర్ ప్రభాస్ పిఎ రామకృష్ణతో చర్చించారు. అనంతరం మృతుడు బాలరాజు ఇంటికి వెళ్లి, బాలరాజు భార్య బ్యాంకు ఖాతాలోకి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేశామని అధ్యక్షులు శివకృష్ణ, ఉపాధ్యక్షులు వాల్మీకి సురేష్, కార్యదర్శి అశు, సహకార దర్శి ఆది తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. మృతి చెందిన బాలరాజుకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

-ఉధృతమైన అంగన్‌వాడీల ఆందోళనలు
- ఎమ్మెల్యేల ఇంటిముందు పెద్దఎత్తున నినాదాలు

విశాలాంధ్ర-కదిరి: తమ సమస్యలు పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అంగన్వాడీలు హెచ్చరించారు. బుధవారం అంగన్వాడీలు చేపట్టిన ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిని పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తూ సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీల ఆందోళనను పోలీసుల చేత అణిచి వేయాలని చూస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్క్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మాబున్నీసా, లక్ష్మీదేవి, సుజాత, శారద, సుశీల, చంద్రకళ, రామలక్ష్మమ్మ, ఈశ్వరమ్మ ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, సిఐటీయూ నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్ పాల్గొన్నారు.

పరిష్కారం లేని చర్చలు ఎందుకు?

విశాలాంధ్ర-ధర్మవరం: కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలపై సమ్మెలు నిరసనలు చేస్తున్న స్పందించని ప్రభుత్వం, పరిష్కరించలేని చర్చలు ఎందుకు అని అంగన్వాడీ కార్యకర్తల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 16వ రోజు సమ్మెకు చేరుకోగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇంటి ముందు అంగన్వాడీలు బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. ముందుగా సీఐటీయూ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తూ ఎమ్మెల్యే ఇంటికి చేరుకున్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా శ్రామిక మహిళా నాయకురాలు దిల్షాద్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలు చేస్తున్న ప్రభుత్వం చర్చల్లో పరిష్కరించే విధంగా చర్యలు ఎందుకు చేపట్టడం లేదని? ప్రభుత్వంపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వాటిని నాలుగేళ్లయినా అమలు చేయకపోవడం దారుణమని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ కాన్, సీపీఎం పట్టణ కార్యదర్శి నాగార్జున, పెద్దన్న కొత్తపేట మారుతి చేనేత కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ నాయకులు పోలా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ఎమ్మెల్యే బాలక్రిష్ణ ఒత్తిడి తేవాలి

విశాలాంధ్ర-హిందూపురం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు బుధవారం అంగన్వాడీలు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వంపైన ఎమ్మెల్యే బాలకృష్ణ ఒత్తిడి తేవాలని నినదించారు. టీడీపీ పట్టణాధ్యక్షుడు డి.ఈ.రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా ఐటీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాన్సెట్టిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎఫ్ఆర్ ఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సంపూర్ణమ్మ, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి.,బాబు, పట్టణ కార్యదర్శి మారుతిరెడ్డి, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, వ్య.కా.సం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకరనారాయణ ఇంటి ముట్టడి

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి బుధవారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, హెల్పర్లు ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఇంటి వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో లేకపోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ ఇబ్బంది కలగడంతో సర్దిచెప్పి పోలీసులు నిరసనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, మల్లికార్జున, సిఐటీయూ నాయకులు రమేష్, బాబావలి, వెంకట రాముడు పాల్గొన్నారు.

రేపు అత్యవసర బడ్జెట్ సమావేశం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ఈనెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ ప్రత్యేక బడ్జెట్ సమావేశమును నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి అవసరం ఉన్నందున బడ్జెట్ సమావేశం ఏర్పాటుచేశామని తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, వైస్ చైర్మన్లు, కోఆప్షన్ నెంబర్లు, అన్ని విభాగాల అధిపతులు, మున్సిపల్ అధికారులు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా 2023-24 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024-25 సంవత్సరానికి తయారు చేయబడిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఆమోదం పొందాల్సి ఉన్నదని తెలిపారు.

వైభవంగా ప్రతిష్ఠ వేడుకలు ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మాధవ నగర్ కెపిటి స్ట్రీట్ చెలిమి వద్ద ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు శ్రీ సీతా రామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు కలశ పూజ, శివాభిషేకం, అరుణ, దీక్ష, నవగ్రహ, నక్షత్ర, సాయం దీక్ష, ద్వాదశ మన్యు సూక్త హోమాలు ప్రధాన అర్చకులు మోహన్ స్వామి, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. శిఖర కలశ స్థాపనకు, మూలవిరాట్ విగ్రహాలను వివిధ పూలలతో అలంకరించి ప్రత్యేక పూజలను, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించామని ఆలయ గౌరవాధ్యక్షులు గడ్డం పార్థసారథి, పల్లెం వేణుగోపాల్, సోలిగాళ్ళ వెంకటేశులు, అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సుందరేషన్, కార్యదర్శి పామయ్యగారి లక్ష్మీనాత్ తెలిపారు. 29న కలశపూజ ప్రాణ ప్రతిష్ఠ, పంచామృతాభిషేకం, అలంకరణ, అష్టోత్తర పూజ, హోమాలు, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

నైపుణ్యాలను వెలికితీసేందుకే "ఆడుదాం ఆంధ్ర"..

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయడం వారిలో నైపుణ్యాలను మరింతగా పెంచడానికి "ఆడుదాం ఆంధ్ర" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెండవ రోజు పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో క్రికెట్ క్రీడలను వారు ప్రారంభించారు. తదుపరి క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆట గెలుపుకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల సహాయ సహకారాలతో ఈ క్రీడలు ప్రారంభిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చేపట్టిన ఈ క్రీడలు సంబరాలు జరుపుకోవడం క్రీడాకారులకు ఒక వరంలాగా మారిందని తెలిపారు. వివిధ రకాల క్రీడలను తెలిపిన శెట్టి రోజుల్లో నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల క్రీడాకారులు అందులో పాల్గొని మంచి నైపుణ్యాన్ని పొందితే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. యువత క్రీడారంగంలో కూడా రాణించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రకు శ్రీకారం చుట్టిందని వారు తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసము, విద్యార్థుల కోసం కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. టీవీలు, సెల్ ఫోన్లకు, బానిసలు కాకుండా విద్యార్థులను, యువకులను క్రీడల పట్ల ఆసక్తి చూపేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహించడం ఆనందదాయకమన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంచేలా ప్రతి కీరకారుడు తన యొక్క సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. తదుపరి ఆర్ డి టి స్టేడియం తిక్క స్వామి నగర్ సచివాలయం తరపున ముఖ్యఅతిథిగా కమిషనర్ బండి శేషన్న పాల్గొన్నారు. అక్కడి క్రీడాకారులతో గౌరవ వందనముతో పాటు పరిచయ కార్యక్రమాలు చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర గ్రౌండ్లో గుడ్స్ కొట్టాల సచివాలయానికి చెందిన రెండు జట్లు, ఇందులో బీ టీం విజేతగా, తదుపరి చంద్రబాబు నగర్ సచివాలయంలో రెండు టీముల్లో ఏ. టీం విజేతగా, శారద నగర్ సచివాలయంలో రెండు టీములు గాను బి. విజేతగా, టీచర్స్ కాలనీలో రెండు టీములుగాను ఏ. టీం విజేతగా, తదుపరి తిక్క స్వామి నగర్ సచివాలయం పరిధిలో రెండు టీములుగాను ఏ. టీం విజేతగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, శంషాద్ బేగం,మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ ఆనంద్ కుమార్,పట్టణ వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

రూరల్ పరిధిలో ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ కార్యక్రమాలు..

మండల పరిధిలోని సీసీ కొత్తకోట, పోతుల నాగేపల్లి, కన్నుంపల్లి, నిమ్మలకుంట, కత్తే వారి కొట్టాల, మోటు మర్ల గ్రామాలలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సిపి పార్టీని అధిక మెజార్టీతో గెలిచారని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో పాటు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, రూరల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి..

- బీజేపీ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుదిలి సుదర్శన్ డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని అసెంబ్లీలో కేంద్రాలలో నిరసన కార్యక్రమాలలో భాగంగా అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఆర్డీఓకు వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రధానమైన హామీ ఇచ్చిన జగన్మోహనరెడ్డి, అధికారం లోకి వచ్చిన తరువాత తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో ఆయన ప్రతిపక్షంలో ఉన్నపుడు ధర్మవరంలో చేపట్టిన చేనేత దీక్షలో జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు పెంచడం వలన సామాన్య ప్రజానీకం,పరిశ్రమ యజమానులు కూడా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాన్ని పెద్దఎత్తున చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా. చంద్రశేఖర్, సాకే. ఓబిలేసు, గౌట్లూరు.చంద్ర, పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, అసెంబ్లీ కో కన్వీనర్ చట్టా నారాయణ స్వామి, గుండా పుల్లయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 27, డిసెంబర్ 2023

మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి...

- సుప్రీం కోర్టు తీర్పు మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- మృతి చెందిన కార్మిక కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగమివ్వాలి...
- పుట్టపర్తిలో పారిశుద్ధ్య లోపం పట్టని ఉన్నతాధికారులు
- సీఐటీయూ పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్

ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ పట్టణ కార్యదర్శి గంగాధర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని సిఐటీయూ పట్టణ కార్యదర్శి పైపల్లి గంగా ధర్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన కార్మికుల నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరలేదని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, డ్రైనేజీ, ఇంజనీరింగ్ కార్మికులు అవుట్సోర్సింగ్ విధానం రద్దుచేసి పర్మినెంట్ కార్మికులుగా నియమించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆ తీర్పును అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఈ సమ్మె కొనసాగుతుందన్నారు. కార్మికులు సమ్మె కొనసాగించడంతో పారిశుధ్యం లోపం కొట్టవచ్చినట్లు పట్టణంలో కనిపిస్తోందన్నారు. ఎక్కడ చూసినా డ్రైనేజీ మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయన్నారు, పరిశుభ్రతకు మారుపేరుగా ఉన్న పుట్టపర్తిలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపించిందని జిల్లాలో ఉన్నత అధికారులు ఉన్నప్పటికీ ఈ సమస్య పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు.

మృతి చెందిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని ఆయన కోరారు. కార్మికుల సమ్మెకు టిడిపి, జనసేన నాయకులు మద్దతు ప్రకటించి బైఠాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని వారి సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నియోజకవర్గ నాయకులు రాము, డాక్టర్ తిరుపతేంద్ర, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు రామయ్య, పెద్దన్న, గోవిందు, నరసింహులు,వెంకటేశు, నాగార్జున, పోతులయ్య పాల్గొన్నారు.

విశిష్ట రకం వేరుశెనగతో అధిక దిగుబడి

- తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు
- జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగమల్లి ఓబులేసు

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ సభ్యుడు

విశాలాంధ్ర-ఉరవకొండ : వేరుశనగ పండించే ప్రతి రైతుకు అధిక దిగుబడితో లాభాలు రావాలనే సత్సంకల్పంతో " విశిష్ట (టీసీ జీఎస్ 1694) నూతన వేరుశనగ రకాన్ని విడుదల చేశామని జై కిషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు అన్నారు.జైకిసాన్ ఫౌండేషన్ సలహా సూచనల మేరకు ఉరవకొండ మండలం బూదగవి గ్రామ ఆదర్శ రైతు, నాగరాజు తనకున్న రెండు ఎకరాల పొలంలో విశిష్ట వేరుశనగ రకాన్ని సాగు చేస్తున్న పంటను బుధవారం ఫౌండేషన్ సభ్యుడు సురేంద్రతో కలిసి ఓబులేసు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్ట వేరుశనగ లక్షణాలను గుణగణాలను వివరణాత్మకంగా వివరించాడు. వేరుశెనగ సాగు చేస్తున రాయలసీమ, నెల్లూరు జిల్లాలతో పాటు భారతదేశం వేరుశనగ రైతులకు అందించడం కోసం అద్భుతమైన వేరుశెనగ వంగడం తిరుపతి వేరుశనగ పరిశోధన స్థానంలో తయారైందని తెలిపారు.

వర్షాధారానికి అనువైన ఈ నూతన వేరుశనగ రకంలో ఆయిల్ పర్సెంటేజ్ 50 శాతం ఉంటుందని సిఫార్సు చేసిన విత్తన మోతాదుతో అధిక దిగుబడినిచ్చే వేరుశనగ రకం తెగుళ్లు పురుగులు వైరస్ వ్యాప్తి దాదాపుగా 90 శాతం తక్కువగా వచ్చే వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందన్నారు. ఖరీఫ్లో 105 నుంచి 110 రోజుల్లో, హెక్టర్ పొలానికి 35 క్వింటాల్, రబీలో 45 క్వింటాల్. దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. విశిష్ట (టిసిజిఎస్ 1694) వేరుశనగ విత్తనాలు కావలసినవారు తిరుపతివేరుశనగ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డిని 9490081470 సంప్రదించవచ్చని తెలిపారు.

రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయండి,,

- వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి రీసర్వే ప్రక్రియపై డీఆర్‌ఓ, ఆర్డీవోలు, సర్వే ఏడీ, తహసీల్దార్‌లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పేజ్ -3లో భాగంగా జిల్లాలో 115 గ్రామాలలో రీసర్వే ప్రక్రియను చేపట్టడం జరగగా, అందులో ఇప్పటివరకు 94 గ్రామాల్లో గ్రౌండ్ టూ థింగ్, గ్రౌండ్ వ్యాలుడేషన్ పూర్తి చేసి డీఎల్ఆర్ (డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్) పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

పనులు పూర్తయిన గ్రామాల్లో భూహక్కుపత్రాలు పంపిణీ స్టోన్ ప్లాంటేషన్ ఈనెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. మిగిలిన 21 గ్రామాల్లో డిసెంబర్ 31 లోగా గ్రౌండ్ టూ థింగ్, గ్రౌండ్ వ్యాలుడేషన్ పూర్తి చేసి డీఎల్ఆర్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. సంబంధిత మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పేజ్ -4లో భాగంగా జిల్లాలో 120 గ్రామాలను రీసర్వే కింద ఎంపిక చేయడం జరగగా, ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. మరింత వేగవంతంగా రీసర్వే అయిన చేపట్టాల్సిన అవసరం ఉందని, రీసర్వే కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ గాయత్రీ దేవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రూప్ల నాయక్, రీసర్వే తహసీల్దార్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి మండల పూజ

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమాలు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి వారికి ఉదయం నుంచి అభిషేకాలు, హెూమాలు, నవగ్రహ పూజలు, కలశాలతో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మూల విరాట్‌ను వెండి రథంలో కూర్చోబెట్టి విద్యుత్ దీప అలంకరణతో వాయిద్య గోస్టిలతో పల్లకీలో కూర్చోబెట్టి అయ్యప్ప స్వామి ఆలయం నుండి పురవీధుల గుండా వీర గావసేవుల నృత్యంతో బస్టాండ్ వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్త మండలి వారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్ర ప్రజల నమ్మకద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్థసారథి పాత్రికేయులతో మాట్లాడుతూ వాడుకునే వదిలేయడం జగన్ రెడ్డి నైజాం తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్షణం చెప్పేదొకటి చేసేదొకటి విశ్వసీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి అని అతని 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైందని అన్నారు. ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారు. భుజాన ఎత్తుకొని పెంచిన చిన్నానను కిరాతంగా హత్య చేసిన నేరస్థులని కాపాడుతున్నాడు ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన కడప ప్రజల్ని మోసం చేశారు కడప స్టీల్ ప్లాంట్ లేదు అన్నమయ్య డ్యాం బాధితులని నట్టేట ముంచాడు. కృష్ణ తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాధత్వం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశాడు. తల్లికి చెల్లికిద్రోహం చేశాడు. నమ్మి ఓట్లు వేసినా దళితులు మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంటులో ఓటు వేశాడు. సి పి ఎస్ రద్దు అంటూ ఉద్యోగులని మోసం చేశాడు. మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి నాసిరకం మద్యం పోసి మహిళలు మాంగల్యాలు తెంచుతున్న దౌర్భాగ్యుడు జగన్మోహన్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. అమరావతి రాజధాని మార్చబోనని ఇక్కడ ఇల్లు కట్టుకున్నానని నమ్మించి మోసం చేశాడని విమర్శించారు.

స్ట్రాంగ్ రూముల భవనాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-కొత్తచెరువు: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కొత్త చెరువులోని పెనుగొండ రోడ్డు వైపునున్న శ్రీ చైతన్య కళాశాల గదులను కలెక్టర్ పి.అరుణ్ బాబు స్ట్రాంగ్ రూముల అవసరార్థం వివిధ గదులను పరిశీలించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, ఇంచార్జి తహసీల్దార్ స్వాతి, ఎంపీడీవో బారాన్ సాబ్, శ్రీ చైతన్య కళాశాల యాజమాన్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటి ఆహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-పరిగి: స్కూల్ హెల్త్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం సంకల్ప సంపూర్ణ స్వస్థను కొడిగెన హళ్లి గురుకుల ప్రతిభా పాఠశాలలో డాక్టర్ కేశవులు, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ శ్రీకాంతి, డాక్టర్ ఆదినారాయణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో ఎటువంటి ఆహార పదార్థాలను తీసుకోవాలి, ఎలాంటివి తీసుకోకూడదు, మన శరీరానికి అవసరమయ్యే కార్బోహైడేట్లు ప్రోటీన్స్,పండ్లు తీసుకుని ఆరోగ్యంగా జీవించాలని, ఇంట్లో అమ్మ చేతి వంటనే తినాలని, బయటదొరికే జంక్ ఫుడ్ లాంటి వ్యర్థ పదార్థాలకు దూరంగా ఉండాలి అనేటువంటి ఎన్నో ఆరోగ్యకరమైన విషయాలను ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎన్‌వి మురళీధర్‌బాబు, సీనియర్ సంస్కృత ఉపాధ్యా యులు కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం లోని ప్రఖ్యాతిగాంచిన బాబయ్య స్వామి దర్గా గంధం మహెూత్సవాలు 751 సందర్భంగా గత నెల రోజుల నుంచి దర్గా పీఠాధిపతులు తాజ్ బాబా ఆధ్వర్యంలో వినుకొండ పరిసర ప్రాంతం లోని పాఠశాలలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్రీడా పోటీలు నిర్వహించారు. వారికి దర్గా నిర్వాహకులు బహుమతులను అందజేశారు. దర్గా యొక్క ఉత్సవాలు దృష్టిలో పెట్టుకొని క్రీడా స్ఫూర్తి నింపుతూ విద్యార్థులకు మేధా శక్తిని తెలుసుకోవడా నికి వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడానికి ఆకర్షణీయమైనటువంటి బహుమతులు విద్యార్థులకు వారి పాఠశాలకు అందజేశామని తాజ్ బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి హుస్సేన్ పీరా, సీఐ రాజా, రమేష్, మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఆర్థిక బకాయిల విడుదల కోసం రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా శాఖ పెనుకొండ డివిజన్ వారి ఆధ్వర్యంలో యుటిఎఫ్ చేపట్టిన దశలవారి పోరుబాటలో భాగంగా బుధవారం పెనుకొండ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు దాదాపు 18 వేల కోట్ల రూపాయల ఆర్థిక బకాయిలు చెల్లించలేక నిలిచిపోయాయని, గత ఒకటిన్నర సంవత్సరంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పిఎఫ్, ఏపీ.జి. ఎల్.ఐ, ఈఎల్, మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర ఫైళ్ళకు సంబంధించి బకాయిలు విడుదల కాలేదని, ఎన్నెన్నో అవసరాల కోసం ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులను అవసరానికి పొంద లేని దుస్థితి ఏర్పడుతోందని, రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి తక్షణం స్పందించి ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వాహనాల వేలంలో అధిక రాబడి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సేబ్ స్టేషన్ పరిధిలోని వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను బుధవారం బహిరంగ వేలం వేశారు. ఈ వేలం కార్యక్రమం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 10 వాహనాల విలువ ఆర్టీవో గల నిర్ణయించిన ధర రూ.1,20,500 కాగా వేలంలో పాల్గొన్నవారు ఆ పది వాహనాలను 1,70, 510 రూపాయలు అదనంగా రాబడి వచ్చినట్లు 41/ అధిక మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు సేబ్ ఎక్సైజ్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-అమడగూరు: మండల పోలీస్‌స్టేషన్‌ని బుధవారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాధవరెడ్డి, డీఎస్పీ వాసుదేవన్‌లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను, పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ మండలంలోని ప్రజల బ్రతుకు జీవనం ఏ విధంగా ఉందని, రైతులు ఏఏ పంటలు మీద ఆధారపడ్డారని,వలసలు తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కర్ణాటక అత్యధిక సమీపంలో ఉన్నందువలన కర్ణాటక లిక్కర్‌పై ప్రత్యేక నిఘా ఉంచుతామని, సిబ్బందిని వారానికి రెండుసార్లు మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించాలని సమస్యాత్మ కంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులకు న్యాయం జరిగే విధంగా సమస్యలను పరిష్కరించాలని, వారిని అసభ్యంగా, అమర్యాదగా మాట్లాడ రాదని ఆదేశాలు జారీ చేశారు. అక్రమ మద్యం, అక్రమ రవాణా ఇసుక, వివిధ కేసులు సెబ్ పోలీసులు చేదించిన విషయంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, యస్.ఐ. బలరాం, ఏ.ఎస్.ఐ. ధనుంజయ్,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పోలీస్ సిబ్బంది భాస్కర్, రత్నాకర్, భార్గవ్, చంద్ర, మున్నిషా, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వతలోక్ అదాలత్ తీర్పులు శాశ్వతం

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : శాశ్వత లోకదాలత్‌లో ప్రజా ప్రయోజన కేసుల పరిష్కారంపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల ప్రజాప్రయోజనాల శాశ్వత లోక్‌అదాలత్ ధర్మాసనం చైర్మన్ న్యాయమూర్తి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇరుపక్షాల నడుమ సామరస్య పరిష్కారానికి సమాన అవకాశాలు ఇస్తూ రాజీకుదరని పక్షంలో, ధర్మాసనం తీర్పు వెలువరిస్తుందని, ఇది అప్పీలులేని శాశ్వత లోకదాలత్ తీర్పు అవుతుందని అన్నారు. ఫిర్యాదు దాఖలు చేయడానికి ఎలాంటి కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కోటి రూపాయల పరిహారం వరకు వివాదాల పరిష్కారానికి తీర్పు వెలువరించగల అధికారం కలిగివుందని అన్నారు. శాశ్వత లోక్ అదాలత్ సభ్యులు ఎం.రాజశేఖరరెడ్డి, సీనియర్ న్యాయవాది పద్మజ శాశ్వత లోక్ అదాలత్ సేవల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్, విద్యుత్‌శాఖ, పోస్టల్, హౌసింగ్, డ్వామా, రోడ్డు భవనాలు, ఎల్.ఐ.సి, ప్రభుత్వ ఆసుపత్రి, విద్యా శాఖ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-అగళి : ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన 443 పనులు 6.70 కోట్లు వ్యయానికి సంబంధించి సామాజిక తనిఖీ బృందం గ్రామస్థాయిలో రేపటి నుండి తనిఖీ చేయనున్నారు. ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31 2023 వరకు జరిగిన పనులకు సంబంధించి రికార్డులను బుధవారం తనిఖీ బృందం స్వాధీనం చేసుకుంది. గురువారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి అనంతరం గ్రామస్థాయిలో తనిఖీ ప్రారంభించనున్నారు. మండల వ్యాప్తంగా 443 పనులకు గాను 6.70 కోట్లు ఖర్చుపెట్టినట్లు ఎంపీడీవో రవిప్రసాద్ ఏపీఓ శివన్న తెలిపారు. ఎస్ ఆర్ పి కాంతయ్య ఆధ్వర్యంలో డీఆర్పీల బృందం వారం రోజులు పాటు తనిఖీ నిర్వహించి క్షేత్రస్థాయిలో పనులు సక్రమంగా జరిగాయా లేదా చేసిన పనులకు కూలీలకు బిల్లులు అందాయా లేదా కూలీలతో సమగ్రా తనిఖీ చేయనున్నారు. వారం రోజులపాటు సేకరించిన వివరాలను మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బహిరంగ సభ వేదిక ద్వారా చదివి వినిపించనున్నారు.